# అరణ్యరోదన

**— దేవరకొండ మురళి**

**ఆ ఊరి పేరు తాళ్లపాలెం. ఊరిలో అడుగుపెట్టగానే పేరును సార్థకం చేస్తూ నిలువెత్తు తాడిచెట్లు స్వాగతం ఇస్తాయి.**

అన్ని తాడిచెట్లూ ఒక ఎత్తు. తాళ్లపాలెం తాడిచెట్లు ఎత్తు మరొక ఎత్తు. నిటారుగా ఆకాశాన్నంటుకున్నాయా అన్నట్టుంటాయి. చెట్టు మొదలులో నిలబడి తలపైకెత్తి మేఘాలు చెట్ల ఆకుల్ని తాకుతూ పోతున్నాయా అన్న భ్రమ కలుగుతుంది. ఆ ఊళ్లో తాడిలేని గడపలేదు.

కాని...

ఊళ్లో తాడిచెట్లు ఎంత ఉన్నతమైనవో, ఆ ఊరి మనుషులు బుద్ధులు అంత అల్పమైనవి. అధ్వాన్నమైనవి.

"కేశవా, గోవిందా, మాధవా, శ్రీహరీ..." అని కేశవ నామాలు పలుకుతూ లోపలికి వచ్చి తంబురాని గోడకి నిలబెట్టాడు వెంగళాచారి. తల మీద నుంచి రాగి పాత్ర దింపి కింద వుంచి కాళ్లకి వున్న గజ్జెలు విప్పి మూల పడేశాడు. కట్టుకున్న ఎరుపు రంగు పంచె విప్పి మామూలు పంచె కట్టుకున్నాడు.

రాగి పాత్రలో వున్న బియ్యాన్ని నేల మీద పోసి రాళ్లేరుతూ ఆలోచనలో పడ్డాడు.

రేపటితో ధనుర్మాసం అయిపోతుంది. ఈ హరిదాసు వేషానికి అంతటితో స్వస్తి పలకాలి. తరువాత తను, రాగిచెంబు తయారు. వేకువనే లేచి ఉపాదానానికి బయలుదేరితే బారెడు పొద్దెక్కేసరికి మాకలతో చెంబు నిండుతుంది. ఒక్కడే కాబట్టి తిన్నా, పస్తుపడుకున్నా అడిగేవారు లేరు. నిస్తేజంగా నవ్వుకున్నాడు. గూట్లోంచి రాగి చెంబు బైటికి తీశాడు. వాడుక లేకపోవడం చేత దుమ్ముపట్టి వుంది. పాతగుడ్డ తీసుకుని దులిపాడు.

వెంగళాచారికి ఆరు నెలల క్రితం చనిపోయిన తన భార్య అలివేలు గుర్తుకు వచ్చింది. ఆ రోజుల్లో తను వేణుగోపాలస్వామి గుళ్లో పూజారి. రోజూ గుడిలో పూజాదికాలు ముగించి ఇంటికి వచ్చేసరికి అలివేలు గుమ్మంలో నిలబడి రాగి చెంబుతో నీళ్లిచ్చేది కాళ్లు కడుక్కోడానికి. ఎర్రగా మెరుస్తున్న చెంబుని పట్టుకుని తెల్లని సన్నని వేళ్లు, మణికట్టుని కప్పేస్తూ మూడు జతల గాజులు. చెంబు అందుకోబోయి చెయ్యి పట్టుకుంటే... గాజుల గలగల... చెదిరిన జ్ఞాపకాలని, చెమర్చిన కళ్లని తుడిచేసుకున్నాడు.

భార్యపోయిన రోజుల్లో కృష్ణాష్టమి రావడంతో ఏటా వైభవంగా జరిగే ఉత్సవాలు, పూజలకి భంగం వాటిల్లకూడదని ప్రక్క ఊరిలో వేదం చదువుకున్న రామాచారిని తన స్థానంలో పూజారిగా ఏర్పాటుచేశాడు. ఆలయం ధర్మకర్త, ఊరికి పెత్తందారు అయిన సర్వారాయుడు కూడా ఇందుకు అంగీకరించాడు.

రోజులు గడుస్తున్నా, ప్రాణానికి ప్రాణంగా ప్రేమించిన భార్య కన్ను మూయడంతో వెంటనే మామూలు మనిషి కాలేకపోయాడు. మునుపటిలా ఉత్సాహంగా ఆలయంలో పూజాదికాలు నిర్వహించగలనన్న నమ్మకం సన్నగిల్లింది వెంగళాచారికి. కాని తన మనస్సులో ఆలోచనలు బహిర్గతం చెయ్యక రామాచారినే పూజారి స్థానంలో కొనసాగిస్తూ వచ్చాడు.

"దండాలు పంతులుగోరూ!" అన్న కంఠం విని తలెత్తిచూశాడు వెంగళాచారి. సర్వారాయుడు గారి పాలేరు పర్వతాలు.

"ఏం పర్వతాలూ, ఇలా వచ్చావు?" అని అడిగాడు.

"తవర్ని పెత్తందార్లు ఒకపాలి వచ్చి పొమ్మన్రు" అన్నాడు పర్వతాలు.

"అలాగే. నాలుగు మెతుకులు ఉడకేసుకుని వస్తాను. నువ్వు పద" అని లేచాడు.

** ** **

సర్వారాయుడి ఇంటికి బయలుదేరి వేణుగోపాలస్వామి గుడి దగ్గరికి వచ్చాడు వెంగళాచారి. నడుస్తూనే గుడివైపుకి తిరిగి రెండు చేతులూ జోడించాడు— "నాకు మనశ్శాంతి ఇచ్చి నీ సేవ చేసేందుకు అర్హుణ్ణి చెయ్యి స్వామీ!" అని మనసులో ప్రార్థిస్తూ.

ఇంతలో గుడి వెనకవైపు నుంచి బీడి తాగుతూ వస్తున్న రామాచారి ఎదురు పడ్డాడు. అనుకోకుండా వెంగళాచారి కనపడేసరికి అవాక్కయి నిలిచిపోయాడు. అంతలో తేరుకుని బీడీ పారేసి వెంగళాచారిని చూసి వెధవ నవ్వు నవ్వాడు.

"చూడూ రామాచారీ!" గంభీరంగా అన్నాడు వెంగళాచారి.

"నువ్వు చేసేది కేవలం అర్చక వృత్తే కాదు, పవిత్రమైన దైవకార్యం కూడా! మనోవాక్కాయ కర్మలని పరిశుద్ధంగా వుంచుకోని నికృష్టుడు అర్చక వృత్తికి అనర్హుడు."

రామాచారి ముఖంలో నవ్వు మాయమైంది. ఏదో చెప్పుదామని నోరు తెరిచాడు గానీ, వెంగళాచారి సందివ్వలేదు. రామాచారిని తిట్టిన తిట్టు తిట్టకుండా అరగంటసేపు తిట్టాడు. చేతులు జోడించి హీనస్వరంతో అన్నాడు రామాచారి "క్షమించండి పొరపాటైంది."

"తెలిసి చేసింది పొరపాటు ఎన్నటికీ కాదు." కఠినంగా అన్నాడు వెంగళాచారి. "ప్రాయశ్చిత్తం చేసుకోనిదే గుళ్లోకి

## దొందూ దొందే!

"మొన్న శివరాత్రికి లక్ష మంది కృష్ణానదిలో స్నానం చేశారని పేపర్లో రాశారు కదా! వారు అంత కరెక్టుగా ఎలా రాస్తారండీ?" అడిగింది తన భర్తని" ఓ భార్యా మణి.

"ఏముంది వారంతా చేతులెత్తి సూర్యుడికి నమస్కారం చేసేటప్పుడు చేతులు లెక్కపెట్టి అందులో సగం వేస్తారంతే."

—కె.వి.అక్కయ్య




21-7-89 ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక

అడుగుపెట్టకు! మరోసారి నువ్వు ఇలాంటి పాడుపని చేసినట్టు నా కంటపడినా, నా చెవుల పడినా..." తర్వాత ఆవేశంతో మాట పూర్తి చెయ్య లేక శ్వాస గట్టిగా వదిలి "ఊళ్లోంచి తన్ని తగలేస్తాను జాగ్రత్త!" అని గబగబ వెళ్లి పోయాడు. అది నాగుపాము బుసలా వినిపించింది రామాచారికి. అవమానంతో దహించుకుపోయాడు. అంతలోనే మామూలు మనిషై వెంగళాచారి పందు ములువు తిరిగి కనుమరుగవగానే కింద పారేసిన బీడీ తీసి తిరిగి నోట్లో పెట్టు కున్నాడు. అతని ముఖం మంచుగడ్డలా ఘనీభవించి వుంది.

** ** **

"రావోయ్ ఆచారి రా, నీకు మళ్లీ కబురు చేద్దామనుకుంటున్నాను ఇప్పుడే" అంటూ ఆహ్వానించాడు. ఇంటి ముందు

ఆచారి వంక చూస్తున్న ఆమె ఏదో పని వున్నట్టు లేచి లోపలికి వెళ్లింది.

"చూడు ఆచారీ, ఇలా ఎన్నాళ్లు గడుపుతావు?" అన్నాడు రాయుడు అడగబోయే దానికి శ్రీకారం చుడుతూ.

ఆచారి ప్రశ్నార్థకంగా చూశాడు.

"అదే ఇలా వాకిళ్లు తిరుగుతూ అడుక్కోవడం! ఏదో ఆధారం చూసు కోకపోతే పెద్దతనంలో కష్టమవు తుంది."

"ఏం చెయ్యమంటారు రాయుడు

**గూండాలకు దండలేసి గౌరవించే వ్యవస్థలో మనిషి ఎత్తు ఆరడుగులే అయినా అతనిలోని స్వార్థం, అధికార లాలస, ఆశ్రిత పక్షపాతం ఎత్తు అరవై అడుగులు.**




వసారాలో పడక కుర్చీలో వాలి కూర్చున్న సర్వారాయుడు.

వసారాలో రాయుడుతోపాటు మరొక స్త్రీ కూర్చుని వుంది. వెంగళాచారికి రాయుడి కుటుంబంలో అందరూ తెలుసు. ఈమెను ఇదివరకెప్పుడూ చూడలేదు. ఆచారికి కొంచెం ఆశ్చర్యం వేసింది. రాయుడి గారింట్లో ఆడవాళ్లె వరూ ఇతరులు వచ్చినప్పుడు అక్కడ నిలబడరు. వెంటనే లోపలికి వెళ్లిపోతారు. ఈమె లేవలేదు సరికదా; లేచే ప్రయత్నం కూడా చేయలేదు.

పైన చొక్కా లేకుండా ఉత్తరీయం కప్పుకుని వచ్చిన వెంగళాచారికి ఆమె చూసిన చూపులకి నిలువెల్లా ఏదో పురుగు జరజరాపాకినట్టయింది.

కుశల ప్రశ్నలయ్యాక ఒక నిమిషం ఊరుకున్నాడు రాయుడు. అంతవరకు

గారూ, తిన్నా, మానినా ఒక్కణ్ణే! మధూకరం అంటారా, మాకు మొదటే మంచి వున్నదే!" అన్నాడు విరక్తిగా నవ్వి.

"అది సరేలేవోయ్ నీకు జరుగు బాటుకి తేలికైన మార్గం చెపుతాను వింటావా?" రాయుడు తన మీద చూపి స్తున్న ఆసక్తికి లోలోపల కొంచెం ఆశ్చర్యపడినా పైకి కనపడనివ్వక "అలాగే చెప్పండి" అన్నాడు.

"పట్నం నుంచి మాకు తెలిసిన వాళ్లొకరు వచ్చారు. మా దూరపు బంధువులే. చిన్నప్పుడే భర్తపోయాడు. మామగారిచ్చే మనోవర్తితో కాలం గడుపు తోంది. ఇంతకాలం మరిది గారింట్లో

వుంది. ఇప్పుడు వాళ్లతో గొడవపడి తెగ తెంపులు చేసుకుని బస్తీలో ఒక్కర్తి వుండడం కష్టం అనిపించి ఇక్కడికి వచ్చింది- మాట సహాయానికి నేనున్నాను అని. సరే వచ్చావు కదా వుండమన్నాను. అలా కాదండి. నమను కుంకాలు, పాడి పంటా వున్న చోట తనెందుకు లెమ్మంది. వేరే ఇల్లు చూసిపెట్టు వుడకేసుకుని తింటూ కాలం గడుపు తానంది. పాతకాలం మనిషిలే నీను తినదు. అని ఆగాడు. ఆచారి వింటు న్నట్టు తలూపాడు. "నీ ఇంటికి గడువు తీరిపోయింది గదా. మా రంగమ్మని నీ మిద్దెలో వుంచితే ఆమెకు ఇరువు, నీకో తెరువూ చూపించినట్టు

## గురి తెలియని వారు

ప్రముఖ కాంగ్రెసు నాయకులు కీర్తిశేషులు అయ్యదేవర కాళేశ్వరరావు గారు ఒకసారి బందరులో ఒకానొక ఎన్నికల సభలో ప్రసంగిస్తున్నారు. ఎక్కడి నుంచో ఒక రాయి వచ్చి పందిరి గుంజకు కొట్టుకుంది. కాళేశ్వరరావు గారు తొణక్కుండా "పాపం, ఆ రాయి విసిరినవాడికి గురి చూసి కొట్టడం కూడా తెలియనట్లుంది. నా ముఖానికి కొట్టబోయి పందిరిగుంజకు కొట్టాడు. ఇటువంటి గురి తెలియని మనుషులు అధికారంలోకి వస్తే ఏం పరిపాలిస్తారు" అని ఓ చురక అంటించారు.

– వే జ రావు




వుంటుంది. అద్దె విషయంలో మనం ఒక 'మాట అనుకుందాం'' అన్నాడు.

వెంగళాచారి ఇరకాటంలో పడ్డాడు. భార్య పోయిన నక్షత్రం మంచిది కాక పోవడంతో ఇంటిని ఆరు నెలలు పాడు పెట్టాల్సి వచ్చింది. ఎక్కడ వుండాలో తెలియక తికమకపడుతుంటే రాయుడు ఊళ్లో రచ్చబండ దగ్గర తన స్థలంలో వున్న రెల్లుపాకలో వుండమన్నాడు. కొద్ది రోజుల్లో ఇంటికి గడువు తీరిపోతుంది. వెళ్లి వుందామనే ఆచారి ఉద్దేశం.

ఆచారి ఆలోచనలో పడడం గమనించాడు రాయుడు. చుట్ట వెలిగించి తాపీగా ఒక దమ్ములాగి వదిలాడు.

"నేను ఒక మాట చెపుతాను ఆచారీ, పూర్వం మీ బ్రాహ్మణులు ఉపాదానం చేసుకుంటూ కుటుంబాల్ని పోషించారు. కొడుకుల్ని చదివించారు. గృహస్థులు కూడా ఇళ్లల్లో వచ్చిన వాళ్లకి లేదనకుండా విస్తరి వేసేవారు. మరి ఇప్పుడు నాడు రోజులు ఇదివరకులా లేవు. ప్రజలలో ధర్మబుద్ధి నశిస్తోంది. ఆ సంగతి గమనించి నువ్వైనా మరెవరైనా జాగ్రత్తపడడం మంచిది'' అని ముగించాడు.

ఆచారికి రాయుడు చెప్పింది నిజమే నవిపించింది. అదీగాక భార్య స్మృతులు తననింకా వెంటాడుతూనే వున్నాయి. ఇంటికి వెడితే అవి తనని మరింత బాధించవచ్చు నిట్టూర్పు విడిచాడు.

"అలాగే కానివ్వండి రాయుడు గారూ!'' అన్నాడు.

"మరి అద్దె విషయం?'' అన్నాడు రాయుడు.

"నాకీ విషయంలో అంతగా తెలియదు. మీరే నిర్ణయం చెయ్యండి. ఆ పైన శ్రీహరి కృప మరి నేను శలవు తీసుకుంటాను'' అని ఇంట్లోంచి బైట పడ్డాడు.

రంగమ్మ వెంగళాచారి ఇంట్లో ప్రవేశించింది. పూజగది మాత్రం తనకిందే వుంచుకుని తాళం వేసి ఇల్లు అప్పజెప్పాడు. రాయుడిచ్చిన అద్దె డబ్బుతో యాత్రకి బయలుదేరి వెళ్లాడు మనశ్శాంతిని వెతుక్కుంటూ.

రోజులు గడుస్తున్నాయి. యాత్ర నించి తిరిగొచ్చిన వెంగళాచారికి ఊళ్లో వాళ్ల ప్రవర్తనలో ఏదో మార్పు కనిపించసాగింది ఆచారిని హేళనగా చూడటం, చాటుగా నవ్వుకోవడం మొదలు పెట్టారు. ఒకరిద్దరిని నిలదీసి అడిగే సరికి మిరిమిరి చూపులు చూస్తూ నిలబడ్డారు గాని నోరు విప్పలేదు. వాళ్ళ కళ్లలో భయం తారట్లాడింది. నెమ్మదిగా సన్నిహితుల దగ్గర్నుంచి విషయం రాబట్టే సరికి చాలాకాలం పట్టింది.

రాయుడు, రంగమ్మ తన దూరపు బంధువని చెప్పాడేగాని బస్తీలో ఉన్నప్పుడు రంగమ్మకీ రాయుడికీ చాలా పరిచయం వుంది. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే రాయుడు రంగమ్మని ఉంచుకున్నాడు. వీళ్ల వ్యవహారం తెలిసి రంగమ్మ మరిది ఇంట్లోంచి తగిలేస్తే, రాయుడు తీసుకొచ్చి ఊళ్లో పెట్టాడు. రంగమ్మ ఊరికే రాలేదు. తన వెంట మరో ఇద్దరు ఆడవాళ్లని తీసుకొచ్చింది. పెట్టుబడి లేని వ్యాపారం.

ఈ విషయం వినే సరికి ఆచారికి గుండె ఆగినంత పనయింది. రాయుడు తనని మోసం చేశాడు. అలివేలు తరచు కలలో కనిపించి "ఏమండి మన ఇల్లు బజారు మనుషులకిచ్చి పాడు చేస్తారా'' అని దీనంగా అడగసాగింది. మనసులో చెలరేగిన సంక్షోభానికి తట్టుకోలేక పోయాడు.

* * *

ఆ రోజు పొద్దునే వచ్చిన వెంగళాచారి వాలకం చూసి గతుక్కుమన్నాడు రాయుడు. అంతలోనే నవ్వుతూ "ఏం పంతులూ పని మీద వచ్చినట్టున్నావు కూర్చో!''అన్నాడు.ఆచారి కూర్చోలేదు.

"రాయుడుగారు ఇంట్లో నేనే వుండదల్చుకున్నాను. రంగమ్మ గారికి మరో ఇల్లు చూసి పెట్టండి'' అన్నాడు.

రాయుడు భృకుటి ముడిపడింది. అదేమిటి, ఇల్లు తీసుకుని మూడు నెలలయినా కాలేదు. ఏమయిందిప్పుడు?''

"ఏంలేదు రాయుడుగారు! చాలా ఆలోచించిన మీద ఈ నిర్ణయానికి వచ్చాను'' అన్నాడు ఆచారి తల వంచుకుని.

"ఏమిటి నువ్వాలోచించింది?'' వెటకారంగా అన్నాడు రాయుడు. "తిండి లేక చిప్పపుచ్చుకుని అడుక్కుంటున్నావు కదా అని జాలిపడి ఏదో నాలుగు రాళ్లు వచ్చే ఏర్పాటు చేస్తే, ఇదా నువ్వు చేసే నిర్వాకం?''

"నిజమే రాయుడుగారూ, నిస్వార్థ బుద్ధితో మీరు చేసిన సహాయాన్ని ఉపయోగించుకోలేక పోయాను. అయిందేదో అయింది, అన్నిటికీ ఆ శ్రీహరి ఉన్నాడు. ఉన్న దాంట్లోనే కలో గంజో తాగి బతుకుతాను. ఇల్లు ఖాళీ చేయించండి'' ఆచారి మాటల్లోని శ్లేష సూటిగా తగి లింది రాయుడికి. సహించలేక పోయాడు. "ఇలా అర్థంతరంగా ఇల్లు ఖాళీ చెయ్యమంటే మరో ఇల్లు ఎవరిస్తార్రా నీ తాత''

"రాయుడుగారూ!'' ఖంగు మంది ఆచారి కంఠం. అనవసరంగా మాటలు మిగలకండి. ఊరికి పెత్తందార్లు మీకు దొరక్కపోతే మరెవరికి దొరుకు తుంది ఇల్లు? అయినా బంధువని చెప్పారుగా ఇల్లు దొరికే దాకా మీ ఇంట్లోనే ఉంచుకోండి!''

"హోర్మ్!'' కోపంతో ఊగిపోయాడురాయుడు, "నువ్వెవడ్రా నాకు సలహాలిచ్చేది? రంగమ్మ ఇల్లు ఖాళీ చెయ్యదు! నీకు దిక్కున్న చోట చెప్పుకో నాకు తిక్కరేగింది జైలుకు పంపిస్తాను జాగర్త!''

"నన్ను జైలుకి పంపి మీరు కూడా నాకు తోడు వస్తారా?'' తాపీగా అడిగాడు వెంగళాచారి.

"ఆ ఏమన్నావ్?'' బ్రూమాన్పడిపోయాడు రాయుడు. ఆచారి తొణక లేదు. "గుటుక్కున మింగటానికి నా ఇల్లేం గుడి మాన్యం కాదు రాయుడు గారూ! నేను పూజారిగా ఉన్న రోజుల్లో మీరు చేసిన కైంకర్యాల పుణ్యమే మిమ్మల్ని జైలుకి నడిపిస్తుంది. అంతదాకా ఎందుకు గాని బాగా ఆలోచించి ఆ సంగతి నాకు రేపు చెప్పండి'' అ గబగబా వెళ్లి పోయాడు.

ఆచారి కొట్టిన దెబ్బకి చాలా సేపటి వరకు తేరుకోలేక పోయాడు రాయుడు. తర్వాత తనలో తను గొణుక్కున్నాడు. "నిన్ను జైలుకి కాదు పంపించేది'' ఆ రాత్రి చాలా సేపటి దాకా రాయుడు అనేక మందితో మంతనాలు చేశాడు. వారిలో రామాచారి ఒకడు.

మరునాడు తన ఇంటికి వెళ్లిన వెంగళాచారికి రంగమ్మతో కొలువు తీరి ఉన్న రాయుడు కనిపించాడు. రాయుడి ముందు బల్ల మీద సీసా, గ్లాసులో తీర్థం, పళ్లెంలో ప్రసాదం ఉన్నాయి.


రంగమ్మ చెయ్యి పమిటలోకి పోనిచ్చి జాకెట్టుకి పిన్ను పెట్టుకుంటూ ఆచారి కేసి చూసి నవ్వింది.

కోపం దిగమింగుతూ అన్నాడు వెంగళాచారి "రాయుడుగారూ! ఇల్లు ఖాళీ చెయ్యడం సంగతి ఏం చేశారు?''

రాయుడు కళ్లు చింత నిప్పులయ్యాయి. లేచి నిలబడ్డాడు. "నన్నెదిరించి నిలవటానికి ఎన్ని గుండెల్రా నీకు?'' అంటూ ఆచారి జుట్టు పట్టుకుని వంచి వీపు మీద గుద్దాడు. దవడ మీద, గుండెల మీద కొట్టి వెనక్కి తోశాడు.

వెల్లకిలా పడబోయిన ఆచారి తనని ఎవరో పట్టుకోవటంతో తలెత్తి చూశాడు. రాయుడి దగ్గర పనిచేసే వెట్టి వాళ్లు. వాళ్లు కూడా శక్తి వంచన లేకుండా కాళ్లు, చేతులతో ఆచారిని ఎడా పెడా బాదెయ్య సాగారు.

ఆచారి కళ్ల ముందు చీకటి ముద్దలు ముద్దలుగా పేరుకుంటోంది. చీకటి వెనుక తెరలు, తెరల వెనుక అస్పష్టంగా ఏదో రూపం.



ఉన్నట్టుండి పిచ్చిబలంతో నెట్టేవాళ్ల చేతుల్లోంచి విడివడి రోడ్డు మీదకు పరిగెత్తాడు. కొంతదూరం పరిగెత్తాక కాలు మెలిక పడింది.

దభీమని బోర్లా పడ్డాడు.

వెనకాల రాయుడి వికటాట్టహాసం వినిపించింది. శక్తి అంతా కూడా దీసుకుని వేణుగోపాల స్వామి గుడి కేసి కుంటుతూ పరిగెత్తసాగాడు.

అతని ధ్యేయం ఒక్కటే. ప్రాణం కాపాడుకోవాలి. దగ్గరపడుతున్న గుడిని చూసి సంతోషంతో వేగంగా పరిగెత్తసాగాడు. గుడిలోకి చేరుకున్నాడా తను బతికినట్టే లెక్క! గుడి తలుపులు తీయటం ఎవరితరం కాదు!!

దవడలు పగిలి నెత్తురుతో ముక్కు, నోరు ఏకమై పరిగెత్తుకుంటూ వస్తున్న వెంగళాచారిని చూసి చటుక్కున లోపలికి వెళ్లి గుడి తలుపులు మూసి గెడ వేశాడు రామాచారి. "రామాచారి!" అని మెదడులో నరాలు చిట్లేటట్టు అరిచాడు

ఆచారిని తన్నుకుంటూ తీసుకువచ్చి రాయుడి కాళ్లముందు పడేశారు.

ఆచారి కళ్లముందు తెరలు విడిపోతున్నాయి. తెరల వెనుక పరిచయమైన ఆకారం. స్త్రీమూర్తి. గ్లాసులోని ద్రవాన్ని పూర్తిగా ఎక్కించి లేచి నిల్చుని వికటంగా నవ్వాడు రాయుడు. అతి ప్రయత్నం మీద లేచి నిలబడ్డాడు వెంగళాచారి. కాళ్లు తేలిపోతున్నాయి. ఒళ్లు నజ్జు నజ్జు అయినా రాయుడిని చూసి నిటారుగా అయ్యాడు. కళ్ళల్లోంచి విస్ఫులింగాలు రాలాయి. బలం అంతా ఉపయోగించి రాయుడిని వెనక్కి తోశాడు. ఈ పరిణామాన్ని ఊహించని రాయుడు ఆ తోపుకి వెళ్లి గోడకి కొట్టుకుని కింద పడ్డాడు. కళ్లు బైర్లు కమ్మాయి. తల బొప్పి కట్టింది.

రాయుడిలో మృగం నిద్రలేచింది. అప్పటికే నెట్టేవాళ్ల చేతుల్లో గింజుకుంటున్న ఆచారిని కాలెత్తి ఈడ్చి తన్నాడు.

## ఉద్యోగం

"సుగుణా! మన వసంతని ఎప్పటికైనా నా అంతటిదాన్నిగా చేయాలని ప్రయత్నిస్తున్నాను" వంట గదిలో కాకరకాయ వేపుడు చేస్తూ చెప్పాడు రాజారావు.

"వద్దండి.. అది పట్టుదలతో బాగా చదివి నాలాగా ఉద్యోగం చేస్తుంది" వనితాజ్యోతి చదువుతున్న సుగుణ చెప్పింది.

— డాక్టర్ వేసారపు మాధవయ్య




వెంగళాచారి. "తలుపు తియ్యి" అని కేకలు పెడుతూ పిడికిలి బిగించి, తలుపుల మీద కొట్టసాగాడు. తలుపులకి ఉన్న చిన్న గంటలు మోగసాగాయి. అది మృత్యుఘంటారావంలా వినిపించి వణికిపోయాడు. అంతలోనే ఏడుస్తూ బతిమాల సాగాడు "నన్ను చంపేస్తున్నారురా! తలుపుతియ్యి అంటూ. రామాచారి గుల్కో పిశాచమై నిలబడి వున్నాడు.

కుల మత ప్రసక్తిలేని లౌకిక. రాజ్యంలో రామాచారి నిష్పక్షపాత వైఖరికి దేశమాత ఆనందబాష్పాలు రాల్చింది. ఊరు ఊరంతా ఇళ్లలోకి దూరి తలుపులు వేసుకున్నారు. కాకలు తీరిన పోలీసు బలగం కూడా ఆ విధంగా కర్ఫ్యూ అమలు జరుపలేదు.

గుడి దగ్గరికి చేరిన నెట్టేవాళ్లు

"అమ్మా" అని అరిచాడు ఆచారి. దెబ్బ తగలకూడని చోట తగిలింది. నెట్టేవాళ్లు వదిలేశారు. కుప్పగా కూలాడు ఆచారి. పడినవాడు మళ్లీ లేవలేదు.

ఆచారి కళ్లముందు తెరలన్నీ విడిపోయాయి. చెప్పలేనంత వెలుగు ఆచారిని ఆనందంగా కౌగిలి లోకి తీసుకుంది స్త్రీ మూర్తి. ఆమె అలివేలు. ఆమె కన్నుల్లో తడి.

తాళ్ల పాలెంలో తాడిచెట్లు తలలు ఊపుతూనే వున్నాయి.

వెంగళాచారి మరణవార్త పేపర్లో పడలేదు. అసెంబ్లీల్లో ఎవరూ ప్రశ్నలు వెయ్యలేదు. పార్లమెంటులో సభ్యులు రభస చెయ్యలేదు. మంత్రులు తాళ్లపాలెం పర్యటించ లేదు. ప్రకటనలు చెయ్యలేదు.

# ప్రముఖుల ప్రేమాయణాలు

## ఐసెన్ హోవర్

రెండుసార్లు అమెరికా అధ్యక్షుడిగా పనిచేసిన ఐసెన్ హోవర్ (1890-1969) రెండవ ప్రపంచ యుద్ధంలో తన అసాధారణ శక్తియుక్తులతో నాజీ సైన్యాన్ని మట్టికరిపించిన సమర్థుడైన సైన్యాధికారి కూడా!

ఐసెన్ హోవర్ ఇరవై ఆరు సంవత్సరాల వయసులో మామిజెనీవా అనే ధనిక కుటుంబానికి చెందిన పిల్లను ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు. పెళ్ళి అయిన వెంటనే భార్యతో తనకు కుటుంబ సౌఖ్యం, భార్యతో సుఖ జీవనం కంటే దేశసేవ ముఖ్యమని, అందుకు ఆమె అడ్డు రారాదని హెచ్చరించి ఆ ప్రకారమే నడుచుకునేవాడు. సైనిక విషయాల గురించే ఆలోచిస్తూ వుండేవాడు. ఎక్కడో మారుమూల మిలిటరీ క్వార్టర్స్‌లో ఒంటరితనంతో గిలగిల్లాడే భార్యని పెద్దగా పట్టించుకునేవాడు కాదు. మామిజెనీవా భర్త తనను నిర్లక్ష్యం చేస్తున్నాడని తెగ బాధపడేది భర్తకు పదే పదే ఉత్తరాలు రాస్తూ తన బాధను వ్యక్తం చేస్తూ వుండేది. అయినా ఐసెన్ హోవర్ ఇవేమీ పట్టించుకునేవాడు కాదు. మామి జెనీవా తన స్నేహితురాళ్ళతో "ఏదో ఒడ్డూ పొడుగూ వున్న మనిషి, అందగాడు, పైగా మిలిట్రీ ఆఫీసర్ గదా అని భ్రమించాను. ఇంత నాజమ్మ అనుకోలేదు" అని తన గోడు చెప్పుకుంటూ వుండేది. ఏమైనా వారి దాంపత్య జీవితం అంత సుఖంగా లేకపోయినా ఇద్దరు పిల్లలు కలిగారు.

మామూలుగా ఆడవాళ్ళను దరి చేరనివ్వని ఐసెన్ హోవర్ సైన్యంలో వుండగానే మోర్గాన్ అనే ఒక పిల్ల ఆయనపై మనసుపడింది. ఐసెన్ హోవర్ కూడా అందుకు అభ్యంతరం చెప్పకపోవడం ఆశ్చర్యం. వారిద్దరి మధ్యా ప్రేమలేఖలు చాలా నడిచాయి. అసలు భార్యకు విడాకులిచ్చి మోర్గాన్‌ను పెళ్ళి చేసుకుందామని కూడా హోవర్ ప్రయత్నించాడు. అయితే అలా చేస్తే సైన్యం నుంచి బర్తరఫ్ చేయాల్సి వస్తుందని అమెరికా సైన్యాధ్యక్షుడు బెదిరించడంతో ఆ ప్రయత్నం మానుకున్నాడు.

ఆ తర్వాత మోర్గాన్ తన ప్రేయ చరిత్రలో ఐసెన్ హోవర్ గురించి చెబుతూ, "ఆయన నన్ను అమితంగా ప్రేమించేవాడు. ఆయన ముద్దులు నన్ను పరవశింపజేసేవి. బలిష్టమైన ఆయన కౌగిలిలో నేను మైమరిచేదాన్ని. అయితే ఏం లాభం. అంత మనిషే అసలు విషయానికొచ్చేటప్పటికి జావకారిపోయేవాడు. నాకు నిరుత్సాహమే మిగిలేది" అని తన గోడు వెళ్ళబుచ్చుకుంది. ఆ తర్వాత ఒక రచయిత్రికి ఇచ్చిన ఇంటర్వ్యూలో 'ఐసెన్ హోవర్ సెక్సు విషయంలో పూర్తిగా అసమర్థుడేమీ కాదని, కావలసిన మోతాదు కన్నా కొంచెం తక్కువగా మాత్రమే వుండే'దని ఒక సవరణ చేసిందనుకోండి.




1952లో అమెరికా ఎన్నికలలో ఐసెన్ హోవర్ అధ్యక్ష పదవికి పోటీ చేసినప్పుడు ప్రత్యర్థులు మోర్గాన్‌తో అతడి ప్రేమ వ్యవహారం, వారి లేఖలు బయట పెట్టి ఐసెన్ హోవర్ విజయావకాశాల్ని దెబ్బతియ్యాలని ప్రయత్నించారు. అయితే ఇది ముందుగానే ఊహించిన పార్టీ పెద్దలు వారిద్దరి మధ్యా నడిచిన ప్రేమలేఖలు, ఫోటోలు సంపాదించి చించేశారట!

— సేకరణ: వేమూరి జగపతిరావు